క్లుప్తంగా

భాగవత సప్తాహ పారాయణం



అయిజ: మండలంలోని చిన్నతాండ్రపాడులోని రామాలయంలో శుక్రవారం వికాస తరంగిణి జోగులాంబ గద్వాల వారి ఆధ్వర్యంలో 18వ శ్రీమత్ భాగవత సప్తాహ పారాయణ కార్యక్రమాన్ని వేదపండితులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సప్తాహంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 15వ తేదీ వరకు సప్తాహ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం



మానవపాడు: రాజీవ్ యువ వికాసానికి నమోదు చేసుకునేందుకు ఎదురయ్యే సర్వర్ సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నీలి శ్రీనివాసులు అన్నారు. మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. కార్యాలయంలో కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సర్వర్ బిజీ ఉండటంతో ఇబ్బందులు వస్తున్నాయని తహసీల్దార్ జోషి శ్రీనివాస్‌శర్మ చైర్మన్‌కు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నిరుద్యోగులు, యువకులతో మాట్లాడారు. యువకులు, నిరుద్యోగులు నిరుత్సాహం చెందవద్దని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా



మానవపాడు: కాంగ్రెస్ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని డీసీసీ కార్యదర్శి మహ్మద్ సిరాజ్ అహ్మద్ అన్నారు. మండలంలోని పెద్ద ఆముదాలపాడు గ్రామంలో శుక్రవారం గొల్లశివన్న కుమార్తెకు ఆర్థిక సాయం, పట్టుచీర అందజేశారు. కార్యక్రమంలో శివశంకర్‌రెడ్డి, బాషా, మద్దిలేటి, రవి, కాశపోగు శేఖర్, కుర్వ మోహన్, ఖాజాహుస్సేన్, తేజగౌడ్, గాండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలే రక్ష



ఇటిక్యాల: చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించడం ముఖ్యమని మండల వైద్యాధికారి డాక్టర్ రాధిక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్నారులకు వచ్చే వివిధ రోగాల నుంచి రక్షణ కల్పించడానికి టీకాలు వేయించడం ముఖ్యమన్నారు. నేషనల్ ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ ప్రకారం పిల్లలు పుట్టిన వెంటనే టీకాలు వేయించాలన్నారు. ఈనెల 21 నుంచి 28 వరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. మండల ప్రాథమిక కేంద్రంలో అన్నివేళలా అందుబాటులో ఉన్న ప్రసూతి, వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శేఖర్ శెట్టి, వెంకటేష్, చంద్రనాగమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

గద్వాల క్రైం: వ్యక్తిపై ముగ్గురు వ్యక్తులు అకారణంగా దాడి చేసినట్లు బాధితుడు శుక్రవారం సాయంత్రం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దౌదర్‌పల్లి కాలనీకి చెందిన తెలుగు కృష్ణ పరుమాల శివారులోని బైక్‌పై వెళ్తుండగా తన వ్యవసాయ పొలం సమీపంలోని రాఘవేంద్ర జిన్నింగ్ మిల్లు వాచ్‌మెన్ మరో ఇద్దరు కలసి రాళ్లతో దాడి చేశారు. దాడిలో రక్త గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దాడి సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.



అలంపూర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయుడు



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



అలంపూర్‌లో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



అయిజలో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహనీయుడు జ్యోతిబా పూలే

అలంపూర్/ఇటిక్యాల/శాంతినగర్/అయిజ: సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అలంపూర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే నిరంతరం కృషి చేశారన్నారు. పేదలకు విద్యను అందించిన గొప్ప సంఘ సంస్కర్తగా కొనియాడారు. సామాజిక ఉద్యమాల మార్గదర్శిగా పేర్కొన్నారు. విద్యతోనే జ్ఞానం...జ్ఞానంతోనే మానవాళి పురోగతి సాధ్యమని 19వ శతాబ్దిలోనే అణగారిన వారి కోసం, మహిళల కోసం దేశంలోనే తొలిసారిగా పాఠశాలలను ప్రారంభించిన మానవతావాదిగా పేర్కొన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జీకే ఈదన్న, నాగరాజు, జి.రాజు మద్దిలేటి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా మత్స్యసహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, నాయకులు వావిలాల రంగారెడ్డి, కిషోర్‌కుమార్, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో పూలేకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కాన్షీరాంను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు రాంబాబు అన్నారు. ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులతో కలసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జాన్, సామేలు, కృష్ణయ్య, ప్రభాకర్, ఎర్రన్న, సూరి, ప్రవీణ్, రాజ్, ఆదాం, దావీద్ తదితరులు పాల్గొన్నారు.
- మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు వడ్డేపల్లి మండలం తనగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాంతినగర్‌లో ఘనంగా నిర్వహించారు. పాలమూరు యూనివర్సిటి కన్వీనర్ గద్దం భరత్‌బాబు ఆధ్వర్యంలో తనగల గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- అయిజ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు వివిధ పార్టీల, సంఘాల నాయకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంకూట రాములు మాట్లాడారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని గళమెత్తిన యుగ పురుషుడు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి యువతరం కొనసాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తనగలలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



ఇటిక్యాలలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అలంపూర్‌లో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు



ఎర్రవల్లి: మండల కేంద్రంలోని శివాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నర్సింహస్వామి ఆధ్వర్యంలో రాత్రి కుంకుమార్చన పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మహాసభలను జయప్రదం చేయండి

అత్మకూర్: ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు రాఘవ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలసి మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించి రూ.8 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మహాసభలకు వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, చందు, రమేష్, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

మహమ్మదాబాద్: మండల కేంద్రంలోని అయ్యప్పకొండపై శుక్రవారం శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు శ్రీనివాస్, రాజు, గోపాల్, బాల్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంతో అయ్యప్పకొండ మార్మోగింది. స్వామివారికి అభిషేకం అనంతరం మహాపడిని వెలిగించారు. కనకాభిషేకంతో వచ్చిన డబ్బులను వేలం వేయగా.. వెన్నాచేడ్ మాజీ సర్పంచ్ బోయిని గోపాల్ రూ. 11వేలకు దక్కించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనంతయ్యగుప్తా, గోపాల్, నాయకులు కేఎం నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, రాములు, మాజీ ఎంపీపీ శాంతిబాయి, వైస్‌ఎంపీపీ రాధారెడ్డి, జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ నాగలక్ష్మి, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



అయ్యప్పస్వామికి మహా పడిపూజ నిర్వహిస్తున్న భక్తులు

విద్యుత్ సరఫరాలో అంతరాయం

అయిజ: నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చేపట్టిన పనుల్లో భాగంగా అయిజ 33 కేవీ ఫీడర్ పరిధిలో చెట్లకొమ్మలు తొలగిస్తున్నట్లు ఏఈ నరేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు అయిజ పట్టణంతోపాటు మండలంలోని బింగుదొడ్డి, ఎక్లాస్‌పురం, దేవబండ, జడ్డొడ్డి, అదే విధంగా వెంకటాపురంలోని 33 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సాయంత్రం 3:30 నుంచి 6 గంటల వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కేటీదొడ్డి ఏపీఓ సస్పెన్షన్

కేటీదొడ్డి: మండల ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న అనిల్‌కుమార్ డీఆర్‌డీఓ నర్సింగరావు సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ కృష్ణమోహన్ శుక్రవారం తెలిపారు. గతంలో ఇటిక్యాల మండలంలో ఏపీఓగా విధులు నిర్వహించిన సమయంలో హార్టీకల్చర్ నిధులు దుర్వినియోగం, నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేయడం వంటి కారణాలు గత నెలలో ఇటిక్యాల మండలంలో జరిగిన ఆడిట్‌లో బయటపడటంతో సస్పెన్షన్ చేసినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులే.. పాఠశాలకు కార్మికులు



చెన్నిపాడులోని ప్రభుత్వ పాఠశాలలో తరగతి గది శుభ్రం చేస్తున్న విద్యార్థి

మానవపాడు: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత ఉపాధ్యాయులు పనులు చేయిస్తునారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చెన్నిపాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత తరగతి గదులు శుభ్రం చేయిస్తున్నారు. చాలా రోజులుగా విద్యార్థుల చేత పాఠశాల ఆవరణ శుభ్రం చేయిస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు చీపురుతో తరగతి గదిని శుభ్రం చేయిస్తుండగా 'సాక్షి' తన కెమెరాలో బంధించింది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఈద్గాను అభివృద్ధి చేస్తాం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని ఈద్గాను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వానగుట్టలోని ఈద్గాను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈద్గా చుట్టూ రక్షణగోడ నిర్మాణంపై ఈద్గా కమిటీ సభ్యులు, అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈద్గాకు రక్షణ గోడ లేకపోవడంతో స్థలం అన్యాక్రాంతం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈద్గా చుట్టూ రక్షణగోడ నిర్మించి.. ఈ ప్రాంతాన్ని చదును చేయడం వల్ల విశాలమైన ఈద్గా అందుబాటులోకి వస్తుందన్నారు. వీలైనంత త్వరలో ఈద్గాకు గోడ నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, సాదుల్లా, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఖాజపాషా, రాషెద్‌ఖాన్ పాల్గొన్నారు.



ఈద్గాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఉమ్మడి జిల్లాకు అధిక యూనిట్లు కేటాయించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: రాజీవ్ యువవికాసం పథకంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అధిక యూనిట్లు కేటాయించాలని ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ యువ వికాస పథకంలో నిరుద్యోగులకు రాయితీ రుణాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షణీయమన్నారు. అదే విధంగా ఉర్దూ డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్ల నియామకాలు చేపట్టాలని, ఉర్దూ మీడియం పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉర్దూ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు కార్మికులకు బకాయిలను చెల్లించాలని కోరారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి మహ్మద్ యాకూబ్, షాహెద్, సోహైల్ ఖాన్, మహబూబ్ అలీ ఉన్నారు.

'ఉపాధి' కూలీలకు ఊరట

- ఏప్రిల్ నుంచి పెరిగిన కూలి భత్యం
- రూ.275 నుంచి రూ. 307 వరకు పెంపు
- వేసవిలో అదనంగా రూ. 32 పెంచిన ప్రభుత్వం

ఎర్రవల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట నిచ్చింది. ఈ సందర్భంగా ఉపాధి కూలి భత్యాన్ని ఏప్రిల్ 1 నుంచి పెంచేలా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంత వరకు కూలీలకు గరిష్ఠంగా రోజువారీ కూలి రూ. 275 చెల్లిస్తుండగా ఇక నుంచి రూ.32 కలిపి రూ.307 అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది.

1,80,272 కూలీలు

అలంపూర్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 124 పంచాయతీలు ఉన్నాయి. అందులో 81,962 మందికి జాబుకార్డులు ఉండగా 1,80,272 మంది కూలీలు నిత్యం పనులకు హాజరవుతున్నారు. అదే విధంగా ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిని కల్పించే విధానం ఏర్పాటు చేయడంతో కూలీలు ఉపాధి పొందుతున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని కూలీల భత్యాన్ని పెంచడంతో కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జింకలపల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు(ఫైల్)

ఆయా మండలాల వారీగా కూలీల వివరాలు..

మండలం	జాబ్‌కార్డులు	కూలీలు
ఇటిక్యాల	17062	39194
మానవపాడు	10865	22133
ఉండవెల్లి	10254	21684
అలంపూర్	9293	19033
రాజోళి	10684	23744
వడ్డేపల్లి	6329	13557
అయిజ	17475	40927

ధరలు పెరుగుతున్నాయి..



రోజురోజుకు నిత్యావసర ధరలు పెరుగుతున్నాయి. కూలీ డబ్బులు నెలలోగా నేరుగా బ్యాంక్ ఖాతాలో జమఅవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూలి పెంచడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కూలీ డబ్బులు త్వరగా వచ్చేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

– బాబురెడ్డి, ఉపాధి కూలీ, సాసనూలు

కూలీలు సద్వినియోగం చేసుకోవాలి..



గ్రామాల్లో జాబుకార్డులు కలిగిన కూలీలంతా ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కూలీలు ఉదయం 6 గంటల నుంచి 11 వరకు పనులు చేయాలి. వేసవిని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు పాటించాలి.

–మహ్మద్ అబ్దుల్ సయ్యద్‌ఖాన్, ఎంపీడీఓ, ఎర్రవల్లి

వక్ఫ్ ఆస్తులు కబ్జా చేసేందుకే బిల్లు

అత్మకూర్: కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులు కబ్జా చేసేందుకే సవరణ బిల్లు తీసుకొచ్చిందని ముస్లిం సంఘాల నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఆజంజాహి మసీదు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారంటూ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు గయాసుద్దీన్, వాహీద్, జుబేర్ మాట్లాడుతూ.. ముస్లిం పర్సనల్ లా బోర్డుకు వ్యతిరేకంగా ముస్లింల విలువైన వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసేందుకే కేంద్రం సవరణ బిల్లు తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేద ముస్లింలకు న్యాయం చేస్తామంటూ సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్న కేంద్రం ముందుగా మణిపూర్ అల్లర్లను అరికట్టాలన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం పారద్రోలాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చాంద్‌పాషకు అందజేశారు. కార్యక్రమంలో మౌలానా అబ్దుల్‌అలీం, హాఫీజ్ అజ్జర్, నాయకులు జబ్బార్, రఫీక్, ఉస్మాన్, ఆమీర్ పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

అమరచింత: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని శుక్రవారం పట్టణంలోని ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. జామీయా మసీదులో ప్రార్థనల అనంతరం ప్లకార్డులు పట్టుకుని నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రవియాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. మత స్వేచ్ఛకు, రాజ్యాంగ విరుద్ధమైన బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తౌఫిక్, షేక్‌పాష, ఆఫీస్ మౌలానా అల్తాఫ్ బేగ్, ఫరీద్, నిసార్, ఆశ్వక్, ఇమ్రాన్, సమీర్, కరీం, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.